క్లుప్తంగా

పనికి తగిన వేతనం ఇవ్వాలి



జయలక్ష్మికి వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

వేములవాడరూరల్: చేసిన పనికి సమాన వేతనం ఇవ్వాలని మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం మండల విద్యాధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ధరలకు అనుగుణంగా బిల్లులు చెల్లించకుండా విద్యార్థులకు అల్పాహారం, కోడిగుడ్లు, పౌష్టికాహారం మెనూ ప్రకారం అందించాలని ఆదేశించడం సరికాదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చే నిధులను నిలిపి వేసి ప్రభుత్వమే సరఫరా చేస్తూ భోజనం తయారీకి సమాన పనికి సమాన వేతనాన్ని అందిస్తే సరిపోతుందన్నారు. చాలీచాలని నిధుల కేటాయింపుతో మధ్యాహ్న భోజనం అందించలేమని ధరలకు అనుగుణంగా నిధులు కేటాయింపు చేయాలని కోరారు. ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కడారి రాములు, కార్మికులు నర్సమ్మ, సాయిలు, బీరెడ్డి లక్ష్మి, సరోజన, కనకలక్ష్మి, రజియాబేగం పాల్గొన్నారు.

పాదయాత్రకు తరలిరావాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ప్రభాకర్

చందుర్తి: ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో నవంబర్ 7న హైదరాబాద్‌లో తలపెట్టిన మాదిగల విశ్వరూప మహా పాదయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి ఆవునూరి ప్రభాకర్ కోరారు. మండల కేంద్రంలో విశ్వరూప మహాపాదయాత్ర కరపత్రాలను ఆయన సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సుంకపాక దామోదర్, నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు సవరించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండలం రాచర్లగొల్లపల్లిలో పంట పొలాలతో పాటు గ్రామంలో వేలాడుతున్న విద్యుత్ తీగలను సవరించాలని గొల్లపల్లి బీజేపీ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సెస్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఏఈఈ పృథ్వీధర్‌గౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు. కరెంట్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గ్రామంలో ఇళ్ల ముందు కరెంట్ తీగలు ఉండి ఇళ్లను తాకుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామస్తులకు ఏదైనా ప్రమాదం జరిగితే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు దాసరి గణేశ్, నాయకులు సత్యారెడ్డి, శాగ లక్ష్మణ్, ఆకుల సృజన్ పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి



ఎల్లారెడ్డిపేట: వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల కేంద్రంలోని కిషన్‌దాస్‌పేటకు చెందిన కూలీలు టెక్నికల్ అధికారి రాజుకు సోమవారం వినతిపత్రం అందించారు. నాలుగు నెలలుగా పనులు చేసిన తమకు డబ్బులు రాలేదని వారు పేర్కొన్నారు. దీంతో కుటుంబ పోషణ భారమైందని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకు కాంగ్రెస్ నాయకులు దొమ్మాటి నర్సయ్య, సద్ది లక్ష్మారెడ్డి, ఒగ్గు బాల్‌రాజ్ సంఘీభావం తెలిపారు.

సీఎం బ్రేక్‌ఫాస్ట్ ప్రారంభం

కోనరావుపేట: మండలంలోని సుద్దాల ఉన్నత పాఠశాలలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని ఎస్‌ఎంసీ చైర్మన్ ఎరవెల్లి విజయ్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మంజులాదేవి, ఎస్‌ఎంసీ సభ్యులు ఉప్పుల ఆంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: గ్రామీణ ప్రాంత యువతలో క్రీడలపై ఆసక్తి పెంచాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. గ్రామంలో ఎక్కడైన ఒక ఎకరం ప్రభుత్వ స్థలాలను గుర్తించి క్రీడలకు అనుగుణంగా క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాల్సి ఉంది. కాని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ స్థలం క్రీడా ప్రాంగణానికి అనువైనది లేకపోవడంతో, ఉన్న స్థలంలోనే క్రీడా ప్రాంగణం అని బోర్డులు పెట్టి చేతులు దులుపుకున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఆ క్రీడా ప్రాంగణాల్లో ఇప్పటి వరకు ఎలాంటి ఆటలు ఆడకపోవడంతో, నిరుపయోగంగా ఉన్న ఆ ప్రదేశంలో పిచ్చి మొక్కలు పెరిగాయి. కేవలం బోర్డులకే పరిమితమై వెక్కిరిస్తున్నాయి.

పేరుకే పరిమితం

- క్రీడా ప్రాంగణాల ఏర్పాటులో చిత్తశుద్ధి కరువు
- బోర్డులు పెట్టి చేతులు దులుపుకున్నారు
- పిచ్చి మొక్కలతో నిండిన ఖాళీ ప్రదేశాలు



వేములవాడ మండలంలోని చింతాల్‌ఠాణా, మారుపాక, గుర్రవానిపల్లి, చంద్రగిరి, చీర్లవంచ, కొడుముంజ, శాభాష్‌పల్లి, అనుపురం, రుద్రవరం, సంకెపల్లి, ఆరెపల్లి గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. క్రీడా ప్రాంగణాల కోసం ఈజీఎస్ నుంచి గ్రామానికి నెట్, బోర్డులకు రూ.41,500 చెల్లించారు. దీంతో ప్రతి గ్రామంలో స్థలం ఉన్న చోట ఉన్నంత మాత్రమే క్రీడా ప్రాంగణం అని అన్ని గ్రామాల్లో బోర్డులు మాత్రమే ఏర్పాటు చేశారు. కొన్ని గ్రామాల్లో మాత్రం వాలీబాల్ నెట్, పైపులు ఏర్పాటు చేశారు. మరి కొన్ని గ్రామాల్లో క్రీడల కోసం వాలీబాల్, ఖోఖో ఆటలకు సంబంధించి కోర్టులు ఏర్పాటు చేయలేదు. పరికరాలు సైతం అమర్చకుండా వదిలేశారు. అధికారులు ఇప్పటికైనా పట్టించుకుని క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

క్రీడల కోసం కిట్లు

వేములవాడ మండలంలోని 11 గ్రామాల్లోని గ్రామపంచాయతీలకు ఇటీవల ప్రభుత్వం క్రీడాకారుల కోసం కిట్లను కూడా అందించారు. క్రికెట్, వాలీబాట్ కిట్‌లు, రింగులు, స్కిప్పింగ్ సెట్లు 4, వాలీబాల్ నెట్లు 2, గ్రామానికి 75 టీషర్టులు, మూడు రకాల డంబెల్స్ అందించారు.



గుర్రవానిపల్లిలో ఖాళీ ప్రదేశంలో పెట్టిన క్రీడా ప్రాంగణం బోర్డు

క్రీడా ప్రాంగణం శుభ్రం చేయాలి



గుర్రవానిపల్లి గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడాప్రాంగణంలో పిచ్చి మొక్కలు పెరిగాయి. ఈ క్రీడా ప్రాంగణానికి బోర్డు మాత్రమే ఉంది. వాలీబాల్ నెట్ కట్టేందుకు పైపులు ఏర్పాటు చేయాలి. పిచ్చి మొక్కలను శుభ్రం చేయాలి.

– గుర్రం ప్రదీప్. గుర్రవానిపల్లి

అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేశాం



వేములవాడ మండలంలోని 11 గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశాం. ఇటీవల అన్ని గ్రామాలకు ప్రభుత్వం అందించిన క్రీడా కిట్లను కూడా అందించాం. గ్రామాల్లో వినియోగంలో లేని క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తీసుకువస్తాం.

– శ్రీధర్, ఎంపీడీవో, వేములవాడ

రక్తదాత ప్రాణదాతతో సమానం

- పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న బెటాలియన్ పోలీసులు

సిరిసిల్లఅర్బన్: పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ఆపద సమయంలో రక్తదానం చేసిన వారు ప్రాణదాతలతో సమానమని బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాస్‌రావు అన్నారు. సోమవారం 17వ పోలీస్ బెటాలియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీనారాయణ నేతృత్వంలో పోలీస్ అధికారులు, సిబ్బంది రక్తదానం చేశారు.

బెటాలియన్‌లో ఓపెన్‌హౌస్

సిరిసిల్లఅర్బన్: సిరిసిల్ల మున్సిపల్ పరిధి సర్దాపూర్‌లోని 17వ పోలీస్ బెటాలియన్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ విద్యార్థులకు ఆయుధాల వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ జయప్రకాష్ నారాయణ, పార్థసారథి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటికీ తిరుగుతూ బీఆర్‌ఎస్ ప్రచారం



ఎల్లారెడ్డిపేటలో..



దేశాయిపల్లెలో..



గంభీరావుపేట: కొత్తపల్లిలో

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లి, రాచర్లతిమ్మాపూర్, గుండారం, ఎల్లారెడ్డిపేట గ్రామాల్లో ఎంపీపీ పిల్లి రేణుక, ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్‌కుమార్, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ సంక్షేమ పథకాల గురించి వివరించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే పథకాలు మాయమవుతాయన్నారు. నాయకులు బందారపు బాల్‌రెడ్డి, శ్రీనివాస్, బాల్‌రెడ్డి, లింగారెడ్డి, జగన్‌రెడ్డి, అంది సుభాష్, శ్రీనివాస్, సీత్యానాయక్, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలంలోని దేశాయిపల్లె గ్రామంలో సిరిసిల్ల ఏఎంసీ చైర్‌పర్సన్ పూసపెల్లి సరస్వతి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.

గంభీరావుపేట: మండలంలోని కొత్తపల్లి, నర్మాల గ్రామాల్లో సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు కేటీఆర్ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను అందించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి గంధ్యాడపు రాజు, మానేరు నీటి సంఘాల మాజీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం మాజీ కన్వీనర్ కామిరిశెట్టి లక్ష్మణ్, ఏఎంసీ చైర్మన్ హన్మంతరెడ్డి, వైస్ చైర్మన్ లింగం యాదవ్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ రామానుజాగౌడ్, మాజీ చైర్మన్ రాజనర్సింహారెడ్డి, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ రాజేందర్, నాయకులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలంలో తెర్లుమద్దిలో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్‌రావు బీఆర్‌ఎస్ పార్టీ ప్రచారాన్ని సోమవారం ప్రారంభించారు. ముందుగా హన్మాన్ ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి, మేనిఫెస్టోను ఆవిష్కరించి, ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఎంపీపీ శరత్‌రావు, టీఎస్‌పీఎస్సీ మాజీ సభ్యులు డాక్టర్ చంద్రశేఖర్‌రావు, జెడ్పీటీసీ నర్సయ్య, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్‌రావు, సర్పంచ్ కిషన్‌రావు, ఎంపీటీసీ దుర్గవ్వ, నాయకులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని కనగర్తి, సుద్దాల, కోనరావుపేట, ధర్మారం గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓటేయ్యాలన్నారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి బీఆర్‌ఎస్ నాయకుడు



లింగారెడ్డికి కండువా కప్పుతున్న వేములవాడ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్

కోనరావుపేట: మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఎల్లాల లింగారెడ్డి ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నా, తగిన గుర్తింపు లేదన్నారు. ఈ ఎన్నికల్లో ఆది శ్రీనివాస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులు సాసాల మల్లారెడ్డి పాల్గొన్నారు.

'ఆది' వెంటే మేము..



ప్రతిజ్ఞ చేస్తున్న సంఘ సభ్యులు

రుద్రంగి: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రుద్రంగి వాస్తవ్యులైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ వెంటే మేము ఉంటూ ఓట్లు వేయడంతో పాటు మద్దతు చేస్తూ మా బంధు మిత్రులందరితో ఓట్లు వేయిస్తామని మండల కేంద్రానికి చెందిన ఆది లక్ష్మి మున్నూరు కాపు సంఘం సభ్యులు సోమవారం ఏకగ్రీవంగా తీర్మానించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు తీర్మాణ పాత్రాన్ని అందజేశారు. ఆదికి మద్దతు చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

గడపగడపకూ ప్రచారం

రుద్రంగి: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు గడప గడపకు తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు తూము జలపతి, రుద్రంగి సర్పంచ్ తర్రె ప్రభలత, ఉపాధ్యక్షులు తర్రె మనోహర్, గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శులు చెలుకల తిరుపతి పాల్గొన్నారు.

యువకులతో సమావేశం

కోనరావుపేట: మండలంలోని ఎగ్లాస్‌పూర్‌లో బీఆర్‌ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు ముష్కం జీవన్‌గౌడ్ ఆధ్వర్యంలో యువకులతో సమావేశాన్ని నిర్వహించారు. యువకులు ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకులు గంగసాని రమణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

'అధికార పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారు'

- డీసీసీ ఉపాధ్యక్షుడు రాములు



తెర్లుమద్దిలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

ముస్తాబాద్: అసెంబ్లీ ఎన్నికలలో అధికార బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని డీసీసీ ఉపాధ్యక్షుడు బుర్ర రాములు అన్నారు. తెర్లుమద్దిలో ఇంటింటా ప్రచారాన్ని సోమవారం నిర్వహించారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా ప్రజలలో కాంగ్రెస్‌పై సానుభూతి ఉందన్నారు. ఆరు గ్యారంటీ పథకాలు ప్రజల్లోకి వెళ్లాయన్నారు. ఇక కాంగ్రెస్ విజయాన్ని ఎవరు ఆపలేరన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు హక్కు వినియోగించుకుని, కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, నర్సింలు, రమేశ్, శ్రీనివాస్, చంద్రయ్య, కొంరయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్, బీజేపీలు ఒక్కటే



నేరెళ్లలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తంగళ్లపల్లి: బీఆర్‌ఎస్, బీజేపీ రెండూ ఒక్కటేనని కాంగ్రెస్ పార్టీ తంగళ్లపల్లి మండల అధ్యక్షుడు జాలగం ప్రవీణ్ టోని ఆరోపించారు. మండలంలోని నేరెళ్ల గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై ప్రచారం నిర్వహించారు. తొమ్మిదేళ్ల దోపిడీని, నిరంకుశ పాలనను అంతం చేసి రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి అండగా ఉండి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల నర్సింగంగౌడ్, శ్రీకాంత్‌గౌడ్, అరెపల్లి బాలు, భరత్‌గౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

కోనరావుపేట: మండలం మామిడిపల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా సోమవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ పథకాలు చూసి మహిళలు, యువకులు పార్టీని ఆదరిస్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి, అధికారంలోకి వస్తుందన్నారు. వేములవాడ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు వేణురెడ్డి, ఉపసర్పంచ్ ఎల్లాల రాంరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి



పార్టీలో చేరిన యువకులతో వికాస్‌రావు

చందుర్తి: అసెంబ్లీ ఎన్నికలు ముగిసే వరకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేసి పార్టీ సూచించిన అభ్యర్థి గెలుపు కోసం పాటుపడాలని బీజేపీ నాయకుడు చెన్నమనేని వికాస్‌రావు కోరారు. చందుర్తి మండలం లింగంపేట, సనుగుల, రామరావుపల్లె గ్రామాల్లో సోమవారం పర్యటించారు. ఈ మూడు గ్రామాల్లో సుమారు 350మందికి పైగా యువకులు బీజేపీలో చేరగా, పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, ప్రతి కార్యకర్త గడపగడప తిరుగుతూ కేంద్రంలో బీజేపీ చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలు విసిగిపోయారని, బీఆర్‌ఎస్ పార్టీని ఓడించాలని ప్రజలే కంకణబద్ధులై ఉన్నారన్నారు. కార్యకర్తలు ప్రజలు బీజేపీ పథకాలు వివరించే వారిని పార్టీవైపు తిప్పుకునేందుకు ఇదే సరైన అవకాశమన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పోంచెట్టి రాకేశ్, జిల్లా కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్, అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, మండల కార్యదర్శులు చింతకుంట గంగాధర్, చిర్రం తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.

'సింహగర్జన సభను విజయవంతం చేయండి'

తంగళ్లపల్లి: జిల్లా కేంద్రంలో నవంబర్ 10న జరగబోయే బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) సింహగర్జన సభను విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు గుండు ప్రేమ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ సింహగర్జన సభకు వేలాదిగా తరలివచ్చి బహుజనుల సత్తా చాటాలని, బడుగు బలహీన వర్గాల బతుకులు మారాలంటే బీఎస్పీ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ములిగె భాస్కర్, శ్యాగ యాదగిరి, మెరుగు రాజు, పొన్నాల నర్సింహులు, రాజు, ఎడ్ల రాజు, అరవింద్, చిట్యాల రమేష్, మహేశ్, ములిగె రాజు, కొమ్మిట వేణు పాల్గొన్నారు.

'చొప్పదండిలో ఎగిరేది బీఆర్‌ఎస్ జెండానే'



బోయినపల్లిలో బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం

బోయినపల్లి: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి చొప్పదండిలో ఎగిరేది బీఆర్‌ఎస్ జెండానేనని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు జోగినిపల్లి రవీందర్‌రావు, డీసీఎమ్మెస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్‌రెడ్డి అన్నారు. బోయినపల్లి, దుండ్రపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, చెన్నాడి అమిత్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ లెంకల సత్యనారాయణరెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, వైస్ఎంపీపీ నాగయ్య పాల్గొన్నారు.

కార్యకర్తలకు దిశానిర్దేశం

తంగళ్లపల్లి: బీఆర్‌ఎస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం పార్టీ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాబోయే ఎన్నికల్లో మంత్రి కేటీఆర్‌కు లక్ష ఓట్ల మెజారిటీ లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ పడిగెల మానస, ఎంపీటీసీ కోడి అంతయ్య, సింగిల్‌విండో వైస్ చైర్మన్ వెంకట రమణా రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సిరిసిల్లకు బీజేపీ చేసిందేమి లేదు

సిరిసిల్లఅర్బన్: సిరిసిల్ల నియోజకవర్గానికి బీజేపీ చేసిందేమిలేదని బీఆర్‌ఎస్ యూత్ పట్టణాధ్యక్షుడు సుంకపాక మనోజ్ విమర్శించారు. సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. సిరిసిల్ల బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాణి రుద్రమ, మంత్రి కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. సిరిసిల్ల నియోజకర్గానికి బీజేపీ ఏం చేసిందో తెలపాలని ప్రశ్నించారు. ప్రజలు బీజేపీని నమ్మే పరిస్థితి లేదని, బీఆర్‌ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందన్నారు. నాయకులు రాజు, మునీర్, షాద, సికిందర్, మన్సూర్, సాయి, పవన్, శ్రీధర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కోనరావుపేట: ఐకేపీ ఆధ్వర్యంలో మండలంలోని మామిడిపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐకేపీ డీపీఎం అయిల్నేని పాపారావు సోమవారం ప్రారంభించారు. ఉపసర్పంచ్ ఎల్లాల రాంరెడ్డి, ఏపీఎం శ్రీనివాస్, సీసీ రేణుక, వీవో అధ్యక్షురాలు లక్ష్మి, వీవోఏలు సాగర్, లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలో ఐకేపీ ఏపీఎం మల్లేశం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

వేములవాడరూరల్: బాలానగర్‌లో వేములవాడ పీఏసీఎస్ సీఈవో లక్ష్మణ్ కొనుగోళ్లను ప్రారంభించారు.

గంభీరావుపేట: మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐకేపీ సీసీ పద్మ ప్రారంభించారు. గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు విమల, సీఏలు సంతోష, శైలజ, పద్మ, సంధ్య, భారతి పాల్గొన్నారు.



వేములవాడరూరల్: బాలనగర్‌లో..





పతి కోసం సతి.. తండ్రి కోసం తనయ

వేములవాడ/చందుర్తి: వేములవాడ పట్టణం 25వ వార్డులో బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు సతీమణి సునీల, చైర్‌పర్సన్ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవితో కలిసి సోమవారం రాత్రి ప్రచారం చేశారు. అలాగే ఆయన కూతురు నిహారిక చందుర్తి మండలం కిష్టంపేట, రామరావుపల్లె, లింగంపేట గ్రామాలో తండ్రిని గెలిపించాలని ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు.